వాడవాడలా గాంధీ జయంతి

సూర్యుడు అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, భరతమాత దాస్యశృంఖలాల నుంచి విముక్తి కలిగించిన మహోన్నతుడు మహాత్మా గాంధీ అని నేతలు కొనియాడారు. కూకట్‌పల్లి సోమవారం నియోజకవర్గంలో గాంధీ జయంతి వాడవాడలా ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీల నేతలు జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అహింసా మార్గంలో గాంధేయ మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించి మహాత్ముడు గాంధీ అని అన్నారు. మతాలు, కులాలు ఒకటే అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని కొనియాడారు. సత్యాగ్రహం, అహింస, నిజయితీ వంటి మార్గలను ఎంచుకొని అటువైపు ప్రజలను భాగస్వామ్యం చేసి మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి మహాత్మాగాంధీ అని కొనియాడారు.

– కూకట్‌పల్లి

మహాత్ముడికి ఘన నివాళి


కేపీహెచ్‌బీకాలనీలో గాంధీ జయంతి వేడుకల్లో గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు, తదితరులు


మూసాపేటలో నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్


ఎల్లమ్మబండలో నివాళులర్పిస్తున్న ఆల్విన్‌కాలనీ కాంగ్రెస్ అధ్యక్షుడు మారెల్ల శ్రీనివాసరావు


మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు


కృష్ణవేణి కాలనీలో నివాళులర్పిస్తున్న హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు


గాంధీ చిత్రపటానికి నివాళులస్తున్న ఎంసీహెచ్‌యస్ మాజీ అధ్యక్షుడు అంజిరెడ్డి


మోతీనగర్ చౌరస్తాలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


అల్లాపూర్‌లో గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


ఎల్లమ్మబండలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్


మూసాపేటలో నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు పన్నాల హరీష్‌రెడ్డి, వడ్డేపల్లి రాజేశ్వరరావు


గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జెడ్సీ మమత, అధికారులు తదితరులు


హెచ్ఏఎల్ పార్కులో నివాళులర్పిస్తున్న టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి


మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వివేకానందనగర్ కార్పొరేటర్ రోజాదేవి

సర్కారు బడి విద్యార్థులను తెలుగులాగే

ఇంగ్లిష్ మాట్లాడేటట్టు చేస్తాం

- ఉపాధ్యాయులకు ఆంగ్ల భాష బోధన తరగతులు షురూ
- మేడ్చల్ జిల్లాలోని 400 మంది ఉపాధ్యాయులు హాజరు
- ఇప్పటి వరకు 14 జిల్లాల్లోని ఉపాధ్యాయులకు శిక్షణ
- ఇక్కడ శిక్షణ పొందన వారు విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలి
- విల్ 2 కెన్ సంస్థ డైరెక్టర్ రామేశ్వర్‌గౌడ్




పీఎస్ఎం పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్న రామేశ్వర్‌గౌడ్

కూకట్‌పల్లి: ఎస్‌సీఈఆర్‌టీ సహకారంతో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యాయులకు 40 రోజుల ఉచిత ఆన్‌లైన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు విల్ 2 కెన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లిష్ సంస్థ డైరెక్టర్ రామేశ్వర్‌గౌడ్ తెలిపారు. కూకట్‌పల్లిలోని పీఎస్ఎం పాఠశాలలో నిర్వహించిన శిక్షణ తరగతిలో సుమారు 400 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. అందులో భాగంగా సోమవారం ఉపాధ్యాయులకు కోర్స్ గురించి నేరుగా వివరించారు. ఇకపై తరగతులను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని తెలిపారు. మేడ్చల్ జిల్లా డీఈవో విజయకుమారి ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా ఏఎంఓ రవీందర్‌రాజు పర్యవేక్షణలో విజయవంతంగా ఈ కార్యక్రమం కొనసాగింది. ముఖ్యఅతిథులుగా పీఎస్ఎం హైస్కూల్, వివేకానంద సేవా సమితి చైర్మన్ హనుమంతరావు, ఎంఈఓ ఆంజనేయులు హాజరయ్యారు.

వెనుకబడిన విద్యార్థి సైతం అర్థం చేసుకునేలా..

ఈ సంద్భంగా విల్ 2 కెన్ డైరెక్టర్ రామేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి తెలుగు మాట్లాడినట్లు ఇంగ్లిష్ కూడా మాట్లాడే విధంగా శిక్షణ ఇవ్వడమే తన ముఖ్య ఉద్దేశమని అన్నారు. అందరికీ సులభంగా అర్థమయ్యే ఫార్మాట్‌లో తన శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థి సైతం అర్థం చేసుకునేలా తన తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఇక్కడ నేర్చుకుని ఆ పద్ధతిలో విద్యార్థులకు శిక్షణ ఇస్తే వారు త్వరగా నేర్చుకుంటారని తెలిపారు.

ఎస్‌సీఈఆర్‌టీ, డీఈఓ, ఏఎంఓలకు కృతజ్ఞతలు

ఇప్పటి వరకు తెలంగాణలో 14 జిల్లాల్లోని ఉపాధ్యాయులకు ఇంగ్లిష్ శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. అదే విధంగా ఎస్‌సీఈఆర్‌టీ సహకారంతో మొత్తం తెలంగాణలోని మిగతా జిల్లాల్లోనూ తరగతులను నిర్వహిస్తామని తెలిపారు. సర్కారు బడిలో చదివే ప్రతి విద్యార్థి ఇంగ్లిష్‌లో అనర్గళంగా మాట్లాడేటట్టు తర్ఫీదు ఇస్తామన్నారు. ఈ అవకాశం ఇచ్చిన ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్, డీఈఓ, ఏఎంఓలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


విల్ 2 కెన్ డైరెక్టర్ రామేశ్వర్ గౌడ్‌ను సత్కరిస్తున్న మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారులు

క్లుప్తంగా

'డబుల్' ఇళ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు


శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

కూకట్‌పల్లి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని మెట్రో వద్ద సోమవారం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వచ్చిన వారి కోసం బస్సులు ఏర్పాటు చేశారు. డబుల్ బెడ్ రూమ్‌లు పొందిన వారికి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నరేంద్ర ఆచార్య, సీఓ సుజాత, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, నూనె రాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రకాష్‌నగర్ గణేశ్ నిమజ్జన ఊరేగింపు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ప్రకాష్‌నగర్‌లో శ్రీవినాయక భక్త బృందం ఆధ్వర్యంలో సోమవారం నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో రూ.1.20లక్షలకు అరిపాక కృష్ణ దక్కించుకున్నారు. అనంతరం కళాకారుల విన్యాసాలతో, మేళాలతో నిమజ్జన ఊరేగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చేగూరి మహేందర్, రాఘవేందర్, సాయి ప్రకాష్, రాజు, నరేందర్, శివ, శ్రీధర్ దుర్గా రాజ్, కృష్ణ, హర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

కంటి ఉచిత వైద్య శిబిరం

ఆల్విన్‌కాలనీ: సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు సోమవారం నిర్వహించారు. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని దీనబంధుకాలనీలో ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించి సుమారు 700 మందికి కంటి అద్దాలను ట్రస్ట్ చైర్మన్ భిక్షపతి యాదవ్, సెక్రటరి రవికుమార్ యాదవ్‌ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ప్రజా సేవకు, అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. మేము చేస్తున్న ప్రజాసేవ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని రేపు జరగబోయే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాల్‌రెడ్డి, పర్వతాలు యాదవ్, బాలు యాదవ్, శ్రీహరి యాదవ్, శ్రీధర్ పటేల్, శ్రీకాంత్ యాదవ్, మురళి, రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.


కంటి వైద్య శిబిరంలో ట్రస్ట్ చైర్మన్ భిక్షపతి యాదవ్ తదితరులు

సీనియర్ సిటిజన్స్ సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: గాంధీ జయంతిని పురస్కరించి సోమవారం వసంతనగర్‌లోని సీనియర్ సిటిజన్స్‌ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా పెద్దవారిని ఈ విధంగా గౌరవించుకోవటం తన పూర్వజన్మ సుకృతమన్నారు. వివిధ రంగాల్లో ప్రజలకు ఎంతో సేవ చేసిన సిటిజన్స్ భవిష్యత్ తరాలకు ఆదర్శ ప్రాయమన్నారు. నేడు ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యం అనుభవిస్తున్నామంటే మహాత్మాగాంధీ వంటి మహానుభావులు చేసిన కృషి ఫలితమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు సాయిబాబా చౌదరి, శ్యామల రాజు తదితరులు పాల్గొన్నారు.


వసంతనగర్‌కాలనీలోని సీనియర్ సిటిజన్స్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే

గాంధీజీ స్ఫూర్తితో ముందుకు సాగాలి


గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కూకట్‌పల్లి కోర్టులో బార్ అసోసియేషన్ సభ్యులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధీజీ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు గాంధీజీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ రమేష్, ఉపాధ్యక్షుడు మల్లేష్, ట్రెజరర్ డేవిడ్‌రాజు, లైబ్రరీ సెక్రటరీ హర్షవర్ధన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో మహిళా నేతల చేరికలు

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ డివిజన్‌కు చెందిన 20 మంది బీజేపీ, కాంగ్రెస్ మహిళా నేతలు సోమవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుల సమక్షంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన మహిళా నేతలు మాట్లాడుతూ... కేపీహెచ్‌బీ డివిజన్‌లోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. కళ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరామని మహిళా నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా తదితరులు పాల్గొన్నారు.


మహిళా పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

పార్టీలకు అతీతంగా డబుల్ ఇళ్ల పంపిణీ


దుండిగల్‌లో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాను అందజేస్తున్న మంత్రి మహమూద్ ఆలీ, ఎమ్మెల్యేలు

కూకట్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా అందజేస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాన్ని దుండిగల్‌లో మంత్రి మహమూద్‌ఆలీ చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, జెడ్సీ మమత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం మాట్లాడుతూ.. డబుల్ బెడ్ ఇళ్ల పంపిణీ పార్టీలకు అతీతంగా లాటరీ ద్వారా ఎంపిక చేస్తున్నామన్నారు. ఎలాంటి వివక్షకు తావు లేకుండా డబుల్ ఇళ్లను కేటాయిస్తున్నామని తెలిపారు.



లాటరీలో భక్తులకు లడ్డూ, ఎలక్ట్రికల్ స్కూటీ

ఆల్విన్‌కాలనీ: ఎల్లమ్మబండలోని వినాయక భక్త బృందం వారి ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద లాటరీ స్కీమ్ ఏర్పాటు చేసి మొదటి బహుమతిగా లడ్డూ ప్రసాదం, రెండో బహుమతిగా ఎలక్ట్రికల్ స్కూటీ అందించాలని కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ స్కూటీని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ వినాయక భక్త బృందం వారికి అందజేశారు. ఈ మేరకు వినాయక నిమజ్జనం రోజు శనివారం యువ నేత దొడ్ల రామకృష్ణగౌడ్ లాటరీ తీయగా రెండో బహుమతి ఎలక్ట్రికల్ స్కూటీని రాజీవ్‌గాంధీ నగర్‌కు చెందిన మధులిక దక్కించుకున్నది. ఈ బహుమతిని సోమవారం ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ చేతుల మీదుగా మధులికకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షుడు చిన్నోళ్ల శ్రీనివాస్, శివరాజ్ గౌడ్, షౌకత్ ఆలీ మున్నా, కైసర్, రాములు గౌడ్, కాయితి నరసింహులు, సిద్దయ్య, వెంకటేష్‌గౌడ్ వాలి నాగేశ్వరరావు, యాదగిరి, రవి, దుర్గేష్, కూర్మయ్య తదితరులు పాల్గొన్నారు.


లాటరీ విజేత మధులికకు స్కూటీని అందజేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- గాంధీ విగ్రహానికి వినతిపత్రం

కూకట్‌పల్లి: మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేసి మీడియా కమిషన్‌ను ఏర్పాటు, అక్రెడిటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాసులను పునరుద్ధరించాలన్న డిమాండ్‌తో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఆందోళన కార్యక్రమంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు నం.2లోని గాంధీ విగ్రహం వద్ద ఆయన జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎంఏ కరీమ్ మాట్లాడుతూ.. ప్రజలు, ప్రభుత్వానికి వారధిగా ఉంటున్న జర్నలిస్టుల గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవాలన్నారు. అహర్నిశలు వార్తల కోసం కష్టపడే విలేకరికి రక్షణ లేక, సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇకనైనా స్పందించి డిమాండ్‌లను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రంజిత్ ఎడ్ల, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి గంగరాజు, కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.


గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేస్తున్న టీయూడబ్ల్యూజే నాయకులు

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్వాములు కావాలి

కుత్బుల్లాపూర్: పరిసరాలు శుభ్రంగా ఉంటే వ్యాధులు దరి చేరవని.. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్వాములు కావాలని బీజేపీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి అన్నారు. సోమవారం జీడిమెట్ల డివిజన్ సుచిత్రలోని ప్రగతి ప్రైడ్ అపార్ట్‌మెంట్ రోడ్డులో కాలనీ వాసులతో కలిసి ఆయన స్వచ్ఛా భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్లపై చెత్త చెదారాలను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం భరతసింహారెడ్డి మాట్లాడుతూ నివాసిత ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం కాలనీవాసులతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, లక్ష్మణ్‌గౌడ్, సునీల్, రాహుల్, ధర్మ దత్తు, అజయ్‌కుమార్, యాదగిరి, శేషగిరిరావు, చంద్రశేఖర్, జయ ప్రకాష్, అమిత్, రతన్, శ్రీకాంత్, స్వామి రేఖ, చిల్డ్రన్ ఫ్రమ్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

సేవాభారతి సేవలు అభినందనీయం

- డా. రంగిశెట్టి జగదీష్ బాబు

మోతీనగర్: మూసాపేట డివిజన్ మోతీనగర్ శంకర్ మఠం ఆవరణలో సేవా భారతి పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ 17వ వార్షికోత్సవాలు సోమవారం ఘనగా నిర్వహించారు. ఈ సందర్భంగా బయోఫర్ ఇండియా ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ సీఈఓ డా. రంగిశెట్టి జగదీష్ బాబు గౌరవ అతిథిగా పాల్గొని మాట్లాడారు. తాను కూడా ఇతరులు ఇచ్చిన స్కాలర్‌షిప్‌తోనే విద్యను అభ్యసించానని, నేడు ఎంతో మంది చదువుకునే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్నానని తెలిపారు. సేవా చారిటబుల్ ట్రస్ట్‌కు రెండు లక్షల రూపాయలను విరాళంగా అందజేస్తానని తెలిపారు. లక్ష రూపాయలను చదువుకునే విద్యార్థులకు మరో లక్ష రూపాయలు ఉపాధి కోసం వెచ్చించాలని సూచించారు. సేవా భారతిలో ఉన్న ట్రస్టు సభ్యులందరూ వయో వృద్ధులైనప్పటికి నేటి యువకులతో సమానంగా పోటీ పడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విశేషం అన్నారు.

◆ ఆలివ్ మిఠాయి సంస్థ ఫౌండర్ దొరబాబు మాట్లాడుతూ.. తమ సంస్థ ద్వారా సుమారు రెండు దశాబ్దాల నుంచి ప్రతి వినాయక చవితికి పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నమని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబరిచిన మెరిట్ పొందిన విద్యార్థులకు లక్ష రూపాయలు చొప్పున స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నానని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో మెరిట్ పొందిన విద్యార్థులకు పాలసీలు అందజేస్తానని తెలిపారు.


సేవా భారతి ట్రస్ట్ వార్షికోత్సవంలో ట్రస్ట్ సభ్యులతో డా. రంగిశెట్టి జగదీష్ బాబు, దొరబాబు

◆ సేవా భారతి చైర్మన్ బి. సీతారామయ్య మాట్లాడుతూ... విద్య, ఉపాధి వంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. 17 సంవత్సరాల నుంచి తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాల్లో విద్యార్థులకు చదువుకోవడానికి స్కాలర్‌షిప్, శీతాకాలంలో రోడ్లపై నిద్రించే వారికి దుప్పట్లు, మహిళలకు స్వయం ఉపాధి కోసం కుట్టు మెషిన్లు, శిక్షణ సైతం అందిస్తున్నామని తెలిపారు.

◆ బైరెడ్డి మాట్లాడుతూ సేవా భారతి పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్‌కు ఎంతోమంది విరాళాలు అందిస్తున్న దాతలు ఉన్నారని తెలిపారు. స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థులు నేడు ఉన్నత విద్యను అభ్యసించిన వారు కూడా సేవా భారతి కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సభ్యులు సీఎస్ఆర్ మూర్తి, పీఎస్ మూర్తి, నాగేశ్వరరావు, పుచ్చ శ్రీరామ్మూర్తి, స్థానిక నాయకులు బి. జగన్నాథన్‌గౌడ్, శ్రీనివాసరెడ్డి, సామ కొండల్‌రెడ్డి, షేక్ సైజు మీరా, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, సర్టిఫికెట్లను ప్రదానం చేస్తున్న నిర్వాహకులు